

కోడూరు తీరంలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని కోడూరు సముద్రతీరం ఆ దివారం ప ర్యాటకుల రాకతో కళకలడింది. ప్ర తి ఆది వారం, పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో కోడూరు కో డూరు సా గర తీరం పర్యాటకుల రాకపోకల తో ఎంతో కళకళలాడుతుండడం సహజమే. అయితే ఈ ఆదివా రం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్య లో ప్రజలు తరలి రావడం గమనార్హం. సహజ సిద్ధమై న ఇసుక తిన్నెలతో కోడూరు తీరం అందాలను సంతరిం చుకొని పర్యట కులకు కనువిందు చేస్తుంది. దా%శీ%తో జి ల్లా వ్యాప్తంగా కోడూరు తీరం పర్యాటకులను ఆకర్షిం చేందుకు ముఖ్య కారణం. భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో ఎటువంటి అ వాంఛనీయ ఘటనలు చోటు చేసు కోకుండా ఎస్ఐ వీరేంద్ర బాబు గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశా రు. ప్రజలు సముద్రంలో లోతుకు వె ళ్లకుండా పోలీసులు విజిల్స్ వేస్తూ అప్రమత్తం చేశా రు. ఏదేమైనా ఆది వారం అధిక సంఖ్యలో తరలి వచ్చి న ప్రకతి ప్రేమికులతో కోడూరు సా గర తీరంలో కోలా హలంగా ఒక పం డుగ వాతావరణం కనిపించింది.

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు..!

ఆత్మకూరులో ఐదుగురు మంత్రులు పర్యటన - సమిష్టి సహకారంతో ఆత్మకూరు అభివృద్ధికి కృషి : ఆనం

పంచాయతీరాజ్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

ప్రజాశక్తి -ఆత్మకూరు

ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో మంత్రి ఆనం ఆధ్వర్యంలో రూ. కోట్ల అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించారు. ఈ అభివద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పొంగూరు నారాయణ, ఎం డి ఫరూక్, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి కష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ వద్ద ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో శ్రీ సీతారాముల స్వామి వారి దేవాలయ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రులతో కలిసి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆత్మకూరులో జెడ్‌పి నిధులు రూ. 1.70 కోట్లతో నూతన పంచాయతీరాజ్అతిథి గహ నిర్మాణానికి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్ అండ్ బి అతిథి గహాన్ని రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నూతన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేలు ఎటువంటి అభివద్ధి చేయలేదన్నారు. 2014కు ముందు తన హయాంలో మొదలుపెట్టి పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గం పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైందన్న మంత్రి, ఆత్మకూరు అభివద్ధిలో మంత్రులు, ఎంపీ, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అభివద్ధిని ఒక్కశాతం కూడా వైసీపీ ఎమ్మెల్యేలు ముందుకు తీసుకెళ్లలేకపోయారన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ పరిస్థితి అయోమయంగా మారినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇటీవల తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమశిలను పరిశీలించి సోమశిల హైలెవల్ కాలువ పనులను, ఆప్రాన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గంలో పర్యటించి ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కారానికి కషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు చెప్పారు. ఆ మేరకు అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో బాలికలకు విద్య ఎంతో అవసరమని భావించి అనేక విద్యాసంస్థలను గతంలో తాను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు తాజాగా మహాత్మా జోతిరావు పూలే బిసి బాలికలపాఠశాలను ఆత్మకూరుకు తీసుకొచ్చి, తాత్కాలికంగా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలోనే నూతన భవనాల నిర్మాణానికి 10ఎకరాల భూమిని సేకరించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, మంత్రి నారాయణ కలెక్టర్‌కు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత అడిగిన వెంటనే నిధులిచ్చి ఈ పాఠశాల ప్రారంభోత్సవానికి సహకరించారని చెప్పారు. ఆర్అండ్‌బి మంత్రి జనార్దన్‌రెడ్డి అడిగిన వెంటనే నిధులిచ్చి ఆర్అండ్‌బి అతిథిగహాన్ని పూర్తిచేసేందుకు సహకరించారని చెప్పారు. ఆత్మకూరు ప్రజల దాహార్తి తీర్చేందుకు మంత్రి నారాయణ చొరవ చూపుతున్నారని చెప్పారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆత్మకూరుకు ప్రత్యేకంగా కేంద్రం నుంచి ఇళ్లు మంజూరు చేయించారని చెప్పారు. అందరి సహకారంతోనే ఆత్మకూరు అభివద్ధికి కషి చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని, మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేశారని చెప్పారు. రహదారులు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల పాపాలతో రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. తమ ప్రభుత్వహయాంలో అన్ని రోడ్లకు మరమ్మతులకు, అభివద్ధికి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూలి టిడ్కో ఇళ్ల సముదాయాల్లో రామాలయాలను నిర్మించాలని ఆనం సంకల్పించడం గొప్ప విషయమన్నారు. వైసిపి ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అపార అనుభవంతో మళ్లీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిధులను సద్వినియోగం చేస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను తీసుకొచ్చామని, స్వచ్ఛభారత్, అమత పథకాల నిధులతోద్వారా రాష్ట్రాన్ని మరింత అభివద్ధి చేస్తామన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం తరహాలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అభివద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాల్లో బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటర్ సత్యనారాయణ, డ్కెరెక్టర్ మాధవీలత, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్షమ్మ, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పిఆర్ ఎస్ఈ అశోక్‌కుమార్, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, ప్రిన్సిపాల్ రమ్యశ్రీ ఉన్నారు.

పాఠశాల విద్యార్థులు యూనిఫాం అందజేస్తున్న మంత్రులు

మహాసభల స్ఫూర్తితో ముందడుగు..!

అందరి సహకారంతో విజయవంతం - సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న మూలం రమేష్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు విజయవంతమైయ్యాయి. ఆ స్ఫూర్తితో ముందుగు వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ఆదివారం సానిక జెవస్ ట్రస్ట్‌లో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. 48 ఏళ్ల తరువాత నెల్లూరు నగరంలో నిర్వహించిన సిపిఎం రాష్ట్ర మహసభలు చరిత్రలో నిలిచిపోయేలా సాగాయన్నారు. జిల్లా ప్రజలు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు, కార్యకర్తల కృషితో ఇంతటి విజయవం తమైయ్యాయన్నారు. విజయ వంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 1978లో జరిగిన 13వ రాష్ట్ర మహసభలు తరువాత పార్టీ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని, ప్రస్తుతం జరిగిన ఈ సభలు గ్రామ గ్రామాల పార్టీ విస్తరణకు దోహదపడాలని కోరారు. పార్టీ ప్రజా సంఘాలు, అనుభంధ సంఘాలు రాత్రి , పగలు తేడా లేకుండా తమకు అప్పగించిన పనిని సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. ఇది పార్టీ బలాన్నీ తెలియజేస్తుందన్నారు. ఆధునిక పద్ధతుల్లో మహసభల నిర్వాహణ చేశారన్నారు. కేరళ స్థాయిలో స్వాగత ద్వారాలు, ఎల్ఇడి స్కీన్స్, బహిరంగ సభల వేదిక, ప్రత్యేకంగా తయారు చేయించిన కాయం శ్రీనివాసులు, కె. సతీష్,తోపాటు అందుకు సహకరించిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు. తయారుచేసిన వారికి శాలువాతో సత్కరించారు. సీనియర్ నాయకులు ఎం. కోటయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఉద్యమానికి ఎంతో చరిత్ర ఉందని, అందుకు తగ్గట్టుగా మహసభలు విజయవంతం చేశారన్నారు. 85 ఏళ్ల వయస్సులో ఇక్కడకు వచ్చి సభలు చూడడం ఆనందం కలిగించిందన్నారు. పార్టీ నాయకలు, కార్యకర్తలు ప్రజలతో కలిసి మెలిసి ఉండాలని, పార్టీ అబివృద్ధికి ఉపయో గపడుతాయన్నారు. మతోన్మోదశక్తులు ముందు కొస్తున్నాయని, ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఎదిరించి, నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో జరిగిన మహ సభలు యువతకు, ప్రజలకు, సాదరణ వ్యక్తులకు ఎంతో ఉత్తేజం, ఉత్సహం, ఇచ్చిందన్నారు. సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ మరో కొన్ని సంవత్సరాలు గుర్తు ఉండేలా సభలు నిర్వహించా మన్నారు. కార్మికులు,,కర్షకులు, యువకులు,ప్రతి ఒక్కరు తమ స్వంత పనికంటే ఎక్కువగా పనిచేశారన్నారు. పార్టీని మరంత ముందుకు తీసుకు వెళ్లడానికి, ప్రజలతో కలిసి పనిచేయడానికి ప్రతి కార్యకర్త దీక్షగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఆహ్వన సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఎస్‌కె రహేనాబేగం, సూర్యనారాయణ, సీనియర్ నాయకులు శ్రీరాములు, విద్యావేత్త రవీంద్రరెడ్డి, జక్కా శేషమ్మ, బోగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని నవలాకుల తోట ప్రాంతంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బాలిక అత్యాచారానికి గురైనట్లు రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ పాఠశాలకు చెందిన వ్యాన్ డ్రైవర్ ఆ బాలికకు మాయమాటలు చెప్పి పలు మార్లు అత్యాచారానికి పాల్పడినట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భయాందోళనలకు గురౌతున్న బాలిక పరిస్థితిని గమ నించిన తల్లిదండ్రులు ప్రశ్నించడంతో అసలు వ్యవహారం బయటపడింది. తల్లిదండ్రులు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో స్పందించిన పోలీసు అధికారులు. ఈ వ్యవహారంపై రూరల్ డిఎస్‌పి జి.శ్రీనివాసులు, రూరల్ సిఐ వేణు లు లోతుగా విచారణ చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

'నారాయణ'లో

పురిటి బిడ్డకు శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు

పుట్టుకతో మలద్వారం లేకుండా జన్మించిన 1.1 కేజీ బరువు కలిగిన బిడ్డకు అత్యవసరంగా శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నారాయణ హాస్పిటల్ పిడియాట్రిక్ సర్జన్ డాక్టరు గూడూరు సాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆత్మకూరులో జన్మించిన శిశువుకు పుట్టుకతోనే మలద్వారం లేదని గుర్తించిన వైద్యచికిత్సల నిమిత్తం స్థానిక వైద్యులు నారాయణ వైద్యశాలకు పంపించారన్నారు. నారాయణ వైద్యశాల డాక్టర్లు బిడ్డను పరీక్షించి, అత్యవసరంగా శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతం చేశామన్నారు. పుట్టుకతోనే కొందరు పిల్లలు ఆహారనాళ, చిన్నప్రేగు, పెద్దప్రేగు, మల, మూత్ర ద్వారాలు తెరుచుకోకపోవడం, వెన్నుపూసలో గడ్డలు రావడం, తలలో నీరు చేరడం వంటి రకరకాల అవలక్షణాలతో జన్మించడం జరుగుతుందని, వారికి అత్యవసరంగా శస్త్రచికిత్స నిర్వహించాల్సి ఉంటుందని, ఇందుకోసం చెన్నై వంటి మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం మత్తు వైద్య నిపుణులు డాక్టరు కష్ణచైతన్య మాట్లాడుతూ ఆపరేషన్ సమయంలో మత్తు చాలా జాగ్రత్తగా ఇవ్వవలసి ఉంటుందని, 1.1 కేజి బరువుతో జన్మించిన ఈ శిశువులకు తగిన మోతాదులో మత్తు ఇచ్చేందుకు అవసరమైన అత్యాధునిక పరకరాలు నారాయణ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నందునే శస్త్రచికిత్సకు అనుగుణంగా మత్తు ఇచ్చి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఇంకా నియోనెటాలజిస్ట్ డాక్టరు గోకుల్ కృష్ణన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-నెల్లూరు : సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆ స్టేషన్ సిఐ దశరధరామయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. తన స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లుగా ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. తన స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినట్లు గుర్తించినా, సమాచారం వచ్చినా సహించేది లేదన్నారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తున్నట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'పది' పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ పుస్తక రచయిత స్వామి పార్థశా ఖానంద, అశోక్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థులకి పరీక్షలపై అవగాహన ,పరీక్షల యొక్క ప్రాధాన్యత వాటికి ఎలా సిద్ధమైతే మంచి మార్కులు సాధించవచ్చు వివరించ్చారు. బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర విషయాల గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమశిక్షణ ఎలా అలవర్చుకోవాలన్నారు. విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి,నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నులిపురుగుల నివారణ మాత్రలు

ప్రజాశక్తి - లింగసముద్రం జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి మండల పరిధిలోని 45 అంగన్వాడీ కేంద్రంలలో 47 ప్రభుత్వ పాఠశాలల్లో 5 ప్రైవేటు పాఠశాలల్లో కార్యక్రమము జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ చెప్పారు. ఆదివారం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 1460 మంది పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో,4265 మంది బాలబాలికలకు ఈ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు దగ్గర ఉండి ప్రతి పిల్లవాడికి మింగించనున్నట్లు తెలిపారు. 17వ తేదీ వరకూ ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. మండల పరిధిలోని సూపర్వైజర్ సిహెచ్ శ్రీనివాసులు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

యువకుడు దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక ఉడ్‌హౌస్ సంఘం ప్రాంతంలో పాత కక్ష్యల నేపథ్యంలో కళ్యాణ్ అలియాస్ చిన్నా అనే యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత మృతుడు నలుగురు మిత్రులతో కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో ఆరుగురు యువకులు స్కూటర్లపై వచ్చి మూకుమ్మడిగా కత్తులతో దాడికి పాల్పడినట్లు సమాచారం. రక్తగాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కళ్యాణ్‌ను వైద్య చికిత్సల నిమిత్తం స్థానికులు జిజిహెచ్‌కి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కళ్యాణ్ హాస్పిటల్‌కు తీసుకొచ్చే సమయానికే మృతి చెందాడని ధృవీకరించారు. ఈ సమాచారం తెలుసుకున్న నగర డిఎస్‌పి పి.సింధుప్రియ, నవాబుపేట సిఐ అన్వర్ బాషా లు ఘటనా స్థలానికి చేరుకోని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించినట్లు తెలుస్తుంది.

నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తాం..

ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులకు భర్తీ చేస్తామని జిల్లా ఆన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో అనేక విషయాలను ప్రస్తావించారు. సిఎం ఆదేశాలకు అనుగుణంగా ఖాళీగా ఉన్న అన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడానికి సమావేశం నిర్వహించారు. అందరూ ఎంఎల్ఎలు తమ నియోజకవర్గంలోని కొందరు నాయకుల పేర్లను ప్రతిపాదించారు. అన్ని విషయాలు ఇన్‌చార్జ్ మత్రికి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో చర్చించి, తరువాత పేర్లు అధికారికంగా ప్రకటిస్తారని ఫరూక్ మీడి యాకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యాయలం సరి పోవడం లేదని, కొత్త కార్యాలయ ఏర్పాటుకు స్థలం స్వీకరించి, ఆధునిక పద్ధతుల్లో పార్టీ కార్యాలయం నిర్మాణం చేపట్టాని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కడప పట్టణంలో నిర్వహించనున్న టిడిపి మహానాడు విజయవంతం చేయడానికి అందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని సమావేశంలో నిర్ణయిం చారు. మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్య కష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, బీద రవిచంద్ర యాదవ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రులు, ఎంఎల్ఎలు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఇంటూరి

శంకుసాధపన చేస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కందుకూరు : రూ. 3.51 కోట్లతో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆదివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేశారు. నియోజ కవర్గంలో మౌళిక వసతుల కల్పన, అభివద్ధే లక్ష్యంగా పనిచేస్తానని కందుకూరు మండలం కొండముడుసుపాలెంలో మాట్లాడుతూ ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత సిఎం ఈ నెల 15వ తేదీన కందుకూరు నియోజకవర్గం వస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలో సచివాలయం వద్ద కె.జి.టి రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన బిటి రోడ్డు మరియు సైడ్ కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ అధి.కారులు, కొండ ముడు సుపాలెం పార్టీ అధ్యక్షుడు మాదాల రవికుమార్, గొంది నరసింగరావు, సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, పోడపాటి మహేష్, సోమినేని కొండలరావు, ఎం నారాయణ ఉన్నారు. **వలేటివారిపాలెం,:** నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యం ఎంఎల్ఎ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మం డలంలోని కళ్లవళ్లలో 27 లక్షల ఉపాది నిధులతో నూతనంగా నిర్మించిన సిమెం టురోడు మరియు రూ. 4.61 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్ఆదివారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంబించారు.

అనంతరం కళవళ్ల గ్రామ సచివాలయం ను ఒడి లింగసముద్రం మండలం వి ఆర్ కోట గ్రామానికి మంజూరయిన రూ. 2 కోట్ల తారురోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు శుఖుస్థాపన చేశారు. అనం తరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడారు. పంచాయతీరాజ్ ఏఈ చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాల రవికుమార్, గొంది నరసింగరావు, పొడపాటి మహేష్ సోమినేని రవీంద్ర, సోమినేని కొం డలరావు, మోదపల్లి నారాయణ, వంకాయలపాటి మాల్యాద్రి, బెల్లం కష్ణమోహన్,.. అమరనేని రాములు **ఉన్నారు.**

నెల్లూరులో నేత్రదానం

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు నగరానికి చెందిన వడ్లపట్ల.అనసూయమ్మ (90) ఆదివారం తెల్లవారుజామున వారి స్వగహం నందు మారణించారు. ఆమే నేత్రాలను చిరంజీవి ఐ బ్యాంక్ సంస్థ ఇన్‌ఛార్జ్ సుధీర్ సహకారంతో కుటుంబసభ్యులు వడ్లపట్ల.నాగేశ్వర రావు అంగీకారంతో నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు నేత్రాలను దానంచేసిన కుటుంబ సభ్యులు నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. ఆ తరువత కుటుంబసభ్యులకి సర్టిఫికేట్ అందజేసారు.

యూనిక్ కోడ్ సేవలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్

కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దేశం, రాష్ట్రం లోని రైతులందరికీ 11 అంకెలు కలిగిన ఒక ప్రత్యేక యునిక్ ఇవ్వనున్నట్లు దీని ద్వారా కిసాన్ అన్నదాత సుఖీభవ , ఇతరత్రాప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతులకు సేవలం దించనున్నారు. రైతులు వీటిపై అవగాహన కలిగి యూనిక్ కోడ్ సేవలను పొందాలని వ్యవసాయాధికారులు సూచించారు.

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవన నిర్మాణం

ఐసిడిఎస్ అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇంటిగ్రేడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీమ్ (ఐసీడీఎస్) అధికా రులు అనుసరి స్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల ఏడేళ్ల నుంచి ఓ అంగన్వాడీ భవనం అసంపూర్తిగా వుండిపోయిన ఉదంతమి ..మండలంలోని నరుకూరులో టిడిపి ప్రభుత్వ హయాంలో 2018లో అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం రూ. 7 లక్షలు నిధు లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు అప్పట్లోనే లెంట ల్ లెవల్ వరకు గోడలు నిర్మించడం జరిగింది. అనంతరం ఏమి జరిగిందో తెలియదు గానీ అక్కడ నుం చి నిర్మాణం పనులు ముందుకు సాగలేదు. దాంతో భవ నం గోడలు శిదిలావస్థ దశకు చేరుకొన్నాయి. ఫలితంగా 7 లక్షల రూపాయలు "బూడిద లో పోసిన పన్నీరు" అన్న చందంగా మారాయి. గత ఏడేళ్ళ నుంచి అంగన్వాడీ భవన నిర్మాణం గురించి సంబంధిత శాఖ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్యం ప్రభుత్వ నిధుల విషయంలో వారికి వున్న చిత్తశుద్ధికి ఏమిటో అర్థం అవుతోంది.దాంతో పిచ్చి చెట్లు పెరి గిపోయి పాడుబడి ఎందుకూ పనికి రాకుండా పోయింది.

సంబంధిత శాఖ ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకొని శిది లావస్థ స్థితికి చేరుకున్న అంగన్వాడీ భవనాన్ని ఉపయో గంలోకి తెచ్చి, తద్వారా చిన్నారుల అభ్యున్నతి కోసం కషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మొండి గోడ లతో శిథిలావస్థకు చేరి ఉన్న దృశ్యం

బియ్యంబస్తాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి బలిజ, కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య ఆధ్వర్యంలో ఆదివారం సంఘం కార్యాలయంలో 30మంది ఒంటరి మహిళలకు ఉచితంగా 25కేజీల బియ్యం బస్తాలను వితరణంగా అందజేశారు. ఈ సందర్భంగా తోట వెంకట శేషయ్య మాట్లాడుతూ గొగులపల్లివాసులు, సంఘం సభ్యులు, దాత, సూరిశెట్టి గోపికిషన్ సహకారంతో 30మంది ఏ దిక్కు లేని 30 మంది ఒంటరి మహిళలకు నెలకు సరిపడా 25 కేజీల బియ్యం బస్తాలను దాత చేతుల మీదుగా అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు శ్రీమేధా జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ పాపిశెట్టి జానకిరామ్ నున్నా సచ్చిదానందం, హరిబాబు, బచ్చు ప్రసాదరావు, నాగేశ్వరరావు, బలిజ, కాపుసంక్షేమ సంఘం సభ్యులు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రా పురంలో మెడికల్ ఎడ్యుకేషన్, అగ్రికల్చరల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు పి. తిరుపతి రెడ్డి తెలిపారు. 200 మందికి బిపి పరీక్షలు, దగ్గు, జలుబు, బిపి, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా వైద్యులు పి.తిరుపతి రెడ్డి, పల్లవి, ఐక్యిక్ లలితకుమార్, సామాజికవేత్త గండికోట సుధీర్ కుమార్, కరిష్మా చైతన్యకుమార్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు పంచాయతీ పరిధిలోని కొల్లూరుపాడు ఎస్‌సి కాలని నుండి కుమ్మరిపాలెం వరకు తారురోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ గ్రాంట్ ద్వారా రూ.50 లక్షల వ్యయంతో కుమ్మరిపాలెం నుండి కొల్లూరుపాడు ఎస్‌సి కాలనీ వరకు తారురోడ్డు నిర్మాణాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులకు వసతుల ఏర్పాట్లు

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ ఘటిక సిద్ధేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు కలగకుండా ఉండాలని, ముమ్మరంగా జాగ్రత్త వహిస్తున్నామని ఎస్ఐ శివప్రసాదరెడ్డి తెలిపారు. ప్రత్యేక క్యూలైన్లు, ఏర్పాటు చేయాలని ఆలయ నిర్వాహకులకు తెలియజేశారు. వాహనాల పార్కింగ్ గురించి, శివపార్వతుల కళ్యాణం గురించి, కళ్యాణం నిర్వహించే ప్రదేశం ఏర్పాట్లపై పూజారి సిద్దయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులతో చర్చించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో, వాహనాల పార్కింగ్ దగ్గర, సిసికెమెరాలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-కావలి : పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గౌరీశంకర్ నాయుడు, సి.ఇ.ఒ. సీతా రామనాయుడు నేతృత్వంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ ఆధ్వర్యంలో కావలిలోని శ్రీ మేధా జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. కంటి ఆరోగ్య సమస్యలకు సీనియర్ నేత్ర వైద్య నిపుణులకు అనుభవం ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా, లక్ష్మీశిరీష ఆధ్వర్యంలో నేత్రపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో కావలి మండలం పరిసర గ్రామాల నుండి వచ్చిన 250మంది కంటి జబ్బులతో బాధపడే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 75 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 50మంది రోగులకు ఉచిత కంటి అద్దాలు, 30మందికి ఉచితంగా ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో శ్రీ మేధా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, పాపిశెట్టి జానకిరామ్, డైరెక్టర్ కె.హరి నారపరెడ్డి, పాశం శ్రీనివాసులు, బండి కోటి చలపతిరావు, నాగిరెడ్డి శ్రీనివాసులు, ట్రస్ట్ ఎ.ఒ.కృష్ణారెడ్డి, అరవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పడుగుపాడు రామానాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శని, ఆదివారాలు సైతం పదవ తరగతి విద్యార్థులకు సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని పరీక్షల దగ్గర పడుతున్న సమయంలో వారికి పలు ప్రశ్నాపత్రాలకు సంబంధించిన రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవల కూడా ప్రభుత్వం కూడా సెలవు దినాల్లో సైతం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని, వారికి మధ్యాహ్న భోజనం కూడా అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సూర్యనీరజారాణి మాట్లాడుతూ పరీక్షలకు ఇక 33రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం 4 నుంచి 5 వరకు ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందని, కోవూరులోని దాతలు సహకరించి ఈ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందించాలన్నారు.

బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మృతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు (52) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు ఆయన మృతదేహానికి కోవూరు బార్ అసోసియేషన్ తో పాటు పలువురు న్యాయవాదులు సందర్శించి ఘన నివాళులర్పించారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మహిళలు ఇంగ్లీష్ మీడియం ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివేందుకు మార్చి 6వ తేదీ లోపల ఆన్‌లైన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి పేద విద్యార్థినులకు ఉచితంగా కార్పొరేట్ సంస్థలకు ధీటుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉన్నతమైన విద్యాబోధన ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ యూనిఫారం, పౌష్టిక ఆహారం అందించి విద్యార్థులకు వసతి గృహాలు కల్పించి ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించి విద్యార్థులకు భవిష్యత్తును కల్పించేందుకు ఆధ్యాపకులు కృషి చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామాలలోని పేద, మధ్యతరగతి విద్యార్థినుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : వికలాంగులు, వయోవృద్ధులకు వినికిడి, వీల్‌చైర్ తదితర పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు ఎంపిడిఒ అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో జరిగే క్యాంప్ కార్యక్రమాన్ని వికలాంగులు వయోవృద్ధులు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న ఈ పరికరాలను పొందాలన్నారు. ఈ పరికరాల కోసం అర్హులైన వారు సదరం సర్టిఫికెట్, రేషన్ ఆధార్‌తోపాటు రెండు ఫోటోలను తీసుకొని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే బిసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 12 వరకు పెంపు చేశారని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ల రుణాలకు అర్హులందరు దరఖాస్తులు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిఆర్‌టియు ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : పిఆర్‌టియు జిల్లా కార్యాలయంలో 54వఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో గత 54యేళ్లుగా పిఆర్‌టియు ఉపాధ్యాయులకు చేసిన సేవలు గురించి గుర్తుకు తెచ్చుకున్నారు. ఉపాధ్యాయులకు పెన్షన్ సదుపాయం, పంచాయత్ రాజ్ ఉపాధ్యాయులకు హెచ్‌ఎంలు అవకాశం, మహిళా ఉపాధ్యాయులకు 180 రోజులు ప్రసూతిసెలవు మంజూరు, ఉపాధ్యాయులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం, 010 ఖాతా ద్వారా జీతాల చెల్లింపులు, ఉపాధ్యాయులకు మట్టి ఖర్చుల మంజూరు తదితర విషయాలను సాధించి ఉపాధ్యాయులకు పిఆర్‌టియు ఎనలేని సదుపాయాలు కల్పించి ఉపాధ్యాయుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకొని నేటికీ తిరుగులేని సంఘంగా వెలుగొందుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాటకం తిరుమలయ్య, వెంకటరాజు, నాగిరెడ్డి, శ్రీనివాసులు, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఎడిటిటి' విధానంతో డ్రైవింగ్ లైసెన్సులు

- డిటిసి చందన్

ప్రజాశక్తి-నెల్లూరు

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోవడం, కొంతమంది అంగవైకల్యానికి గురికావడం చూస్తున్నాం. అయితే ఈ రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా, పోలీసు శాఖల సంయుక్త సహాయంతో ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగా ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసేందుకు 'అడ్వాన్స్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్' పేరుతో నూతన విధానం అమలు చేస్తుంది. ఈ విధానం జిల్లాలో ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలనే వారికి ఏ తరహాలో పరీక్షలు నిర్వహిస్తారో డిటిసి చందన్ మాటల్లో..

ప్రశ్న. డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసేందుకు రవాణా శాఖ అమలు చేస్తున్న నూతన విధానం ఏమిటీ.. పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తారు.. ఈ పరీక్షల వల్ల ఎటువంటి లాభం చేకూరుతుంది.?

జవాబు. రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వాన్స్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ అనే నూతన విధానం అమలు చేస్తుంది. అందులో భాగంగా నూతనంగా మోటారు సైకిల్, కారు, లారీ, గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సులు తీసుకొనే వారికి రవాణా శాఖ ఇప్పటి వరకు నిర్వహిస్తున్న టెస్టులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నూతన పద్ధతులను అమలు చేస్తున్నాం. రవాణాశాఖ కార్యాలయం వద్ద ఉన్న డ్రైవింగ్ ట్రాక్‌లో పెద్దపెద్ద పోల్స్ ఏర్పాటు చేసి ఆ పోల్స్‌కు ఆర్‌ఎఫ్‌ఐడి సిసి కెమెరాలు, సెన్సార్లు సహకారంతో ఎడిటిటి (అడ్వాన్స్ డ్రైవింగ్ టెస్టు ట్రాక్ విధానం) నూతన విధానంతో మానవ రహిత టెస్టింగ్ విధానం లైసెన్స్ మంజూరు చేస్తాం.

ప్రశ్న. డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకొనే వారికి ఎల్ఎల్ఆర్ ఏ విధంగా మంజూరు చేస్తారు.. దానికి కాలపరిమితి ఏమైనా ఉంటుందా.. ఉంటే ఎన్నిరోజులు ఉంటుంది..?

జవాబు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రవాణా శాఖ ముందుగా లెర్నింగ్ లైసెన్స్ మంజూరు చేస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసే ముందు కంప్యూటర్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. కంప్యూటర్ నిర్వహించే మౌఖిక పరీక్షలో 20 ప్రశ్నలు ఉంటాయి. ఈ 20 ప్రశ్నలకు గాను కనీసం 12 ప్రశ్నలకు ఖచ్చితమైన జవాబు చెప్పాల్సి ఉంటుంది. ఎల్‌ఎల్‌ఆర్ తీసుకున్న వారు 30 రోజుల తరువాత పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం రవాణాశాఖ నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైయ్యేందుకు అర్హత ఉంటుంది. వాస్తవానికి ఎల్‌ఎల్ఆర్ తీసుకున్న వారు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు అయ్యేందుకు ఆరు నెలల కాలపరిమితి ఉంటుంది.

ఇంటర్వ్యూ

ప్రశ్న. ప్రస్తుతం ప్రభుత్వ సూచనల మేరకు అమలు చేస్తున్న అడ్వాన్స్ డ్రైవింగ్ టెస్టింగ్ విధానం ఎప్పటి నుంచి జిల్లాలో అమలు చేస్తున్నారు. ఈ విధానం అమలు చేసేందుకు డ్రైవింగ్ ట్రాక్‌ను సిద్ధం చేశారా..?

జవాబు. రవాణా రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న రవాణా శాఖ విభాగంలో సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కొత్త విధానాలు అమలు చేస్తున్నాం. అందులో భాగంగా జిల్లాలో నూతనంగా డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసేందుకు ఎడిటిటి 'అడ్వాన్స్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్' అనే నూతన విధానం ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమలు చేస్తున్నాం. రవాణా శాఖ కార్యాలయం వద్ద ఉన్న పాత డ్రైవింగ్ ట్రాక్ స్థానంలో సిద్ధం చేశాం. ఈ ట్రాక్‌లో పెద్దపెద్ద స్థంభాలకు ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఆర్‌ఎఫ్‌ఐడి సిసి కెమెరాలు, సెన్సార్లు ఏర్పాటు చేశాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలులోకి తీసుకొచ్చిన ఎడిటిటి విధానం పూర్తిగా మానవ రహితంగా నిర్వహించేది, కేవలం ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఆర్‌ఎఫ్‌ఐడి సిసి కెమెరాలు పెద్దపెద్ద పోల్స్‌కు ఏర్పాటు చేసి ఉంటాయని, ఈ కెమెరాలు ట్రాక్ మీద వాహనం వెళ్తున్న సమయంలో దృశ్యాలను రికార్డు చేస్తుంటాయి, అదే విధంగా డ్రైవింగ్ ట్రాక్స్‌ను దాటి వాహనం నడిపితే వాటిని గుర్తించేందుకు సెన్సార్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తాం.

విజేతలతో ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

విద్యతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి-వింజమూరు

విద్యార్థుల భవిష్యత్తుకు చదువే ఆయుధం అని మాజీ ఐఎఎస్ అధికారి ఆయుష్ కమిషనర్‌గా పనిచేసిన వెలగలేటి రాములు అన్నారు. వింజమూరులోని జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల యందు జరిగిన యుటిఎఫ్ నియోజకవర్గ మెగా టాలెంట్ టెస్ట్‌లో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువును ప్రామాణికంగా తీసుకొని ఉన్నత స్థాయిలను అధిరోహించి అన్ని రంగాలలో విజయం సాధించాలన్నారు. అలాగే మాజీ డిఎంహెచ్ఓ డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడూ నీతినిజాయితీ నేర్చుకొని అభివృద్ధి చెందాలని సందేశాన్నిచ్చారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు నియోజకవర్గ పరిధిలోని 42 పాఠశాల నుండి 32మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చలపతిశర్మ, బాల గంగాధర్, చంచల బాబు, వీరాంజనేయులు, రాము, వెంకటేశ్వర్ రెడ్డి, శివ కుమార్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మంత్రులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కోట్లాది రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎమ్‌డి ఫరూక్, సవిత, బిసి జనార్దన్ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా యంత్రాంగం ఆత్మకూరు పట్టణానికి కదిలి వచ్చారు. దాంతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. మంగళ వాయిద్యాలతో, కోలాటాలు ముత్యాలతో మంత్రులకు ప్రజాప్రతినిధులకు అధికార యంత్రాంగానికి స్థానిక ప్రజాప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా టిడ్కో భవనాల వద్ద ప్రజల కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూ.20 లక్షల వ్యయంతో శ్రీ సీతారాముల స్వాములవారి ఆలయ నిర్మాణం కోసం మంత్రులు భూమిపూజ చేశారు. మంత్రులతో కలిసి శిలాఫలకాన్ని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆవిష్కరించారు. అనంతరం జెడ్‌పి నిధులతో రూ.1.70కోట్లతో నూతన పంచాయతీరాజ్ అతిథి గృహం నిర్మాణానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఆత్మకూరు ఆర్అండ్‌బి అతిథి గృహాన్ని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరించి నూతన బిసి గురుకుల పాఠశాలను ఆమె ప్రారంభించారు. వారితోపాటు టిడిపి సీనియర్ నాయకులు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, చెరువు సాగునీటి సంఘం చైర్మన్ మాదాల మస్తాన్‌నాయుడు, దాసరి మధుసూదనరావ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, ఆర్‌డిఒ పావని, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, తహశీల్దార్ సుధీర్, డి.ఎస్.పి. వేణుగోపాల్, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

14వ తేదీ నుంచి సిపిఎం ప్రచార ఉద్యమం

ప్రజాశక్తి-ఉలవపాడు

కేంద్ర బడ్జెట్‌పై నిరసన తెలియజేస్తూ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార జాతా నిర్వహిస్తున్న నాయకులు తెలిపారు. ఆదివారం కరేడు పంచాయతీ రామకృష్ణాపురంలో సిపిఎం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కత్తి సుజాత అధ్యక్షతన చేపట్టారు. ఈ సమావేశంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి.వి.బి కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎన్నోయేళ్ల క్రితం కరేడు రామకృష్ణాపురం గిరిజనులకు శ్మశానస్థలం కేటాయించారని అయితే ఇటీవల కాలంలో చుట్టుపక్కల రైతులు గిరిజనుల శ్మశాన స్థలాన్ని ఆక్రమించి జామాయిలు మొక్కలు వేశారని, శ్మశాన స్థలాన్ని ఆక్రమించారన్నారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని ఆక్రమణలను తొలగించి రామకృష్ణాపురం గిరిజనల శ్మశాన స్థలాన్ని వారికి అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ప్రాంతీయ కమిటీ సభ్యులు ఏలూరి నాగార్జున, పొన్నం రామలక్ష్మమ్మ, చేవూరు వెంకటేశ్వర్లు, మల్లవరపు అంకమ్మరావు, వీసం సుభాషిణి, కత్తి వెంకటేశ్వర్లు, భారతి, జాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపులో అన్యాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్ట ప్రాంతంలో శాశ్వత కరువు నివారణ చర్యలో భాగంగా సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్ కేటాయింపులో కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని సీతారామసాగర్ సాధన కమిటీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కార్‌స్టాండ్ వద్ద పట్టణ ప్రజలు కార్మికులతో సీతారామసాగర్ సాధన సమితి నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత నివారణ చర్యలో భాగంగా సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణాలు పూర్తితోనే ఈ ప్రాంత అభివృద్ధికి ఏకైక మార్గమన్నారు. ఉపాధి లేక వలసలకే పరిమితమైన మెట్టప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారంతోనే సాగు, తాగునీరు పుష్కలంగా అంది, దాంతో వలసలు నివారణ జరుగుతుందని ముఖ్యంగా యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన మెట్టప్రాంతం తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రూ.394 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నదని ఎద్దేవా చేశారు. సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తి కావాలంటే రూ.7వేలకోట్లు అవసరం అవుతుందన్నారు. నేడు ఆత్మకూరు నియోజకవర్గంలో ఐదు మంది మంత్రులతో ఆనం రామనారాయణ రెడ్డి పర్యటిస్తున్నారని పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ఉదయగిరి మెట్టప్రాంతం పరిస్థితులు తెలిసిన ఆనం ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ స్పందించి జరగబోయే బడ్జెట్లో వెలగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన సీతారామసాగర్ పెద్దిరెడ్డి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయ్యేందుకు నిధులు కేటాయించేలా చూడాలన్నారు. గత ప్రభుత్వంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విడుదల చేసిన నిధులతో పూర్తయిన పనులే కనపడుతున్నాయి తప్ప నేటికీ.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్టప్రాంత రైతాంగం యువత వలసలు నివారణ చేసేందుకు, ప్రజలకు శాశ్వత నివారణ చర్యలో భాగంగా తాగు,సాగునీరు ఈ ప్రాంతం వరప్రసాదమైన రెండు రిజర్వాయర్లను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు, ప్రజలు

సయ్యద్ షరీఫ్‌కు నివాళులు

ప్రజాశక్తి-కావలి

ప్రముఖ అభ్యుదయ రచయిత కావలి పిజి సెంటర్ విశ్రాంత ఉద్యోగి, సయ్యద్ షరీఫ్ 9వ తేదీ ఆదివారం అనారోగ్యంతో మరణించగా సాయంత్రం పట్టణంలోని కసాయివీధిలోని శివరామ సుబ్బయ్య భవన్‌లో షరీఫ్ స్మారకసభను ఆయన అభిమానులు, అభ్యుదయవాదులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షరీఫ్ చిత్రపటానికి రిటైర్డ్ బి.ఎస్.ఎన్.ఎల్.డి.ఇ. రావి కోటిరెడ్డి పుష్పమాలతో నివాళి ఘటించారు. కాలేషా, జాన్, దస్తగిరి భాషా, మస్తాన్, సి.శారద, షరీఫ్ కుటుంబ సభ్యులు పుష్పాంజలి ఘటించారు. మాల్యాద్రి, సి.శారద, రావి కోటిరెడ్డి, దస్తగిరి భాషా మాట్లాడుతూ మంచి మిత్రులు, సామాజిక సేవాభిలాషి, చిన్నపుస్తకాల అభ్యుదయ రచయిత షరీఫ్ నిరాడంబరత, సామాజిక దృక్పథం ఎంతో ప్రశంసనీయమన్నారు. పేదలకు తనకు ఉన్నదానిలో అన్నదానం, చలికాలంలో దుప్పట్లు పంచడం వంటి సేవా కార్యక్రమాలు చేసేవారన్నారు. చాలా కష్టపడి "కావలి చరిత్ర"ను రాశారని అది అముద్రితంగా ఉండడం ఆయన ఆర్థిక పరిస్థితికి దప్పరిణామన్నారు. అబ్దుల్‌కలాం జీవిత చరిత్రను రచించారని తెలిపారు. ముఖ్యంగా షరీఫ్ సొంత ఇల్లులేని లేని కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆ అద్దె ఇంటి వారి మృతదేహాన్ని ఇంటి యజమానులు ఇంట్లోకి రానివ్వని దుస్థితికి పరిష్కారంగా ప్రభుత్వం చేత ఒక స్థలంలో రెండు రూముల భవనాన్ని ఏర్పాటు చేయడం కోసం మిత్రులు సామాజిక స్పృహ - సామాజిక సేవలందించే మిత్రులు ముందుకు వచ్చి,ఈ మంచిపని చేయడం కోసం ముందుకు రావాలని కోరేవారన్నారు. కానీ అది కార్యరూపం దాల్చలేదన్నారు. దానికోసం వివిధ సంస్థలు కలసి ముందుకు వచ్చి కావలి శాసనసభ్యులు, ఆర్.డి.ఒ. వంటి ఉన్నతాధికారులను కలిసి మెమోరాండం ఇచ్చి కార్యరూపంలోకి తీసుకురావడం షరీఫ్‌కు నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో హయ్యూల్ హయ్యూమ్ (చరక శ్రీ), కిర్మాణి సఫ్దర్ హుసేన్, షేక్.మస్తాన్, షరీఫ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సయ్యద్ షరీఫ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న మాలకొండయ్య

వెట్టిచాకిరీ సామాజిక నేరం

ప్రజాశక్తి-కావలి

సమాజంలో వెట్టిచాకిరీ నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలో వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఫిబ్రవరి 9న వెట్టిచాకిరీ నిర్మూలనా దినోత్సవం సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఆర్టికల్ 23 "వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం 1976"లో ఐ.ఎ.ఎస్.లకే ఆదర్శప్రాయుడైన ఎస్ఆర్ శంకరన్, వెట్టిచాకిరీ నిర్మూలనపైన ప్రత్యేకమైన చర్యలు చేపట్టి, అమలు చేయడానికి తన జీవితాంతం కృషి చేసిన మహనీయులని కొనియాడారు. ఇప్పటికైనా వెట్టిచాకిరీ కార్మికులను గుర్తించి వారి సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు నిరంతరం కృషి చేసి, ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గిరిజన కాలనీకి చెందిన మహిళలు కత్తి సురేఖ, ఏలూరి శ్రీ సాయిలక్ష్మి, వై.చెంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'శాంతినికేతన్' విద్యార్థుల హవా..

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో ఆదివారం జరిగిన అపస్ టాలెంట్ టెస్ట్‌లో శాంతినికేతన్ విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారు. బి.లహరి ద్వితీయ స్థానం, కె వర్షిణి నాల్గవ స్థానం సాధించారు. వీరిని కంచిపరమేశ్వర ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ అభినందించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ జి.ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా రేకులషెడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం, ముసునూరు ఏరియా, వికలాంగుల కాలనీలోని పార్కులో అక్రమంగా ఆదివారం సాయంత్రం హడావిడిగా రేకుల షెడ్డు నిర్మించారనివికలాంగుల కాలనీ ప్రెసిడెంట్, విభిన్న ప్రతిభావంతుల టిడిపి ఉపాధ్యక్షులు, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావు తెలిపారు. ఈ అక్రమాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్పందించాలని, వెంటనే అక్రమ కట్టడాన్ని ఆపాలని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎ దేవసేనమ్మ

రైతులకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయంలో సబ్ డివిజన్‌లోని ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్‌పేట మండలాల ఆర్‌బికె సిబ్బందికి రైతు రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి ఆర్ఎస్ఆర్ సిబ్బంది, తమ సచివాలయం పరిధిలోని ప్రతి రైతుకు రైతు రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఏర్పాటుపై అవగాహన చేసి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. సొంత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య ద్వారా ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందవచ్చని, పంటల బీమా, ఇతర ప్రయోజనాలు పొందవచ్చని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సహాయ వ్యవసాయ సంచాలకులు పి.శేషగిరి మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ పోర్టల్లో ఏ విధంగా రైతును నమోదు చేసే ప్రక్రియను ఆర్ఎస్ఆర్ సిబ్బందికి వివరించారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాల కులు సి.నర్సోజి రావు, ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ, ఆత్మకూరు, అనంత సాగరం, ఎఎస్ పేట మండలాల వ్యవసాయ అధికారులు కిషోర్‌బాబు, శ్రీధర్‌రెడ్డి, ఆర్‌బికె సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మద్యంషాపుల దరఖాస్తులపై అభ్యంతరం

- నకిలీ సర్టిఫికెట్లతో నమోదు చేశారని
అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం గీత కులాలకు నూతనంగా కేటాయించిన మద్యం షాపుల దరఖాస్తుల ప్రక్రియను కావలి రూరల్ మండలంలోని గ్రామీణ ప్రజలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. కావలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గీతకులాల వారు 3మద్యం షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. దానికి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ చివరి రోజైన గత శనివారం నాటికి 3 దుకాణాల కోసం 22 దరఖాస్తులు అధికారులకు అందాయి. కావలి పట్టణం షాపునకు 15, రూరల్ మండలానికి 3, జలదంకి మండలానికి 4, మొత్తం 3 దుకాణాలకు సంబంధించి 22 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అయితే వీటిలో కావలి రూరల్ మండలం షాపునకు రిజర్వేషన్‌గా కేటాయించిన గౌండ్ల (గౌండ్ల) అనే ఉపకులం ఈ ప్రాంతంలో ఎక్కడా లేదని ప్రజలు వాదిస్తున్నారు. రూరల్ మండలంలో దాదాపు 30వేల మందికి పైగా గౌడ సామాజిక వర్గం జనాభా ఉండగా ఇక్కడ లేని గౌండ్ల ఉపకులాన్ని ఎలా కేటాయిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఉపకులం రిజర్వేషన్‌పై ఉన్నతాధికారులు పున:పరిశీలన చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నకిలీ సర్టిఫికెట్లతోనే దరకాస్తులు..

కావలి రూరల్ మండలం, కావలి పట్టణం షాపుల కోసం అధికారులకు అందిన సర్టిఫికెట్లు 3 కూడా నకిలీవే అని కావలి ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు ఇచ్చిన ప్రొఫార్మాలో స్థానిక రెవెన్యూ అధికారులు ఇచ్చిన ధ్రువీకరణ సర్టిఫికెట్లు 'నకిలీవే' అని, అర్జీదారుల పాత సర్టిఫికెట్ల ప్రూఫ్‌లు ఏమీ లేకుండా ఇచ్చిన దరఖాస్తులను ఎలా ఆమోదిస్తారని అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం నెల్లూరులో జరిగే లాటరీ ప్రక్రియకు ముందుగానే రూరల్ మండలం షాపు కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు బహిరంగపరచాలని రూరల్ మండలంలోని గౌడ సామాజిక వర్గం నాయకులు సురగాని బ్రహ్మయ్య, ఉప్పాల శ్రీనివాసులు, గుడిపల్లి వెంకయ్య, తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

అనుబంధ సర్టిఫికెట్లతోనే ఆమోదించాం..
ఎక్సైజ్ సిఐ, శ్రీనివాసులు

గీతకులాల మద్యం షాపుల కోసం వచ్చిన దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఆమోదించామని కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు స్పష్టం చేశారు. దరఖాస్తుల ప్రక్రియ అంతా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారదర్శకంగా నిర్వహించినట్లు సిఐ శ్రీనివాసులు వెల్లడించారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-కావలి

విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో 1974-75 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం "గోల్డెన్‌జూబ్లీ" సమావేశం జరుపుకోవడం చాలా ఆనందదాయకమైన విషయమని పూర్వవిద్యార్థులు ముక్తకంఠంతో పలికారు. నేడు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన 1974-75 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల రీయూనియన్ సమావేశానికి రాష్ట్రంలో నలుమూలల నుంచి 60 మందికిపైగా విద్యార్థులు హాజరై మహానందంతో 50యేళ్ల క్రితం నాటి ముచ్చట్లను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరూ తమను తాము పరిచయం చేసుకొని 1975 తర్వాత తమ చదువు గురించి, ఉద్యోగం గురించి, కుటుంబం గురించిన వివరాలను సహ విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో ఆనాటి గురువులను సత్కరించడం, భౌతికంగా లేని గురువులను స్మరించుకోవడం, నాటిమధురాను భూతులను గుర్తుంచుకున్నారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులైన నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్‌రెడ్డిలు చాలా కృషి చేసినందువల్లే ఈ సమావేశం ఎంతో విజయవంతంగా జరిగిందని పూర్వవిద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వోదయ సంస్థల రెక్టార్ 1975 బ్యాచ్ పూర్వవిద్యార్థి డి.వినయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ విశ్వోదయ సంస్థల పూర్వ విద్యార్థులు 120 దేశాలలో కావలి పట్టణ కీర్తిని విశ్వోదయ స్ఫూర్తితో నెలకొల్పారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ వై.విజయ శంకర్ రెడ్డి, డాక్టర్ డి.ఆర్. ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రస్తుత హెడ్‌మాస్టర్ ఎన్.ద్వారకానాథ్ చౌదరి, ఉపాధ్యాయులు చిలకల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.